ADMISSIONS ARE IN PROGRESS 2024-25
Secretary & Correspondent
Bikki Venkateshwarlu
M.Sc (Physicis), M.Ed.
Join your kids with us & Empower their Academic Excellence with Ethical Foundations
INDIRA VIDYALAYA
Nursery to VII class, English Medium
Near Bodrai, Mahabubabad.
Cell: 9701912300, 9705412300

దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 68 | ఆదివారం 09-03-2025 | ఎడిటర్ : వేముల అయోధ్య రాములు | పేజీలు : 4 | వెల : 5 రూ/..

# మహిళలకు రైస్ మిల్లులు

- వడ్ల నిల్వకు గోదాములు కూడా - మహిళా స్వయం సహాయక సంఘాల
- ఆధ్వర్యంలో మండలానికి ఒకటి చొప్పున నిర్మాణం - పరేడ్‌గ్రౌండ్‌లో భారీగా నిర్వహించిన మహిళా దినోత్సవ కార్యక్రమంలో సీఎం రేవంత్
- ఇందిరా మహిళా శక్తి మిషన్ పాలసీ ఆవిష్కరణ మహిళా సంఘాలకు రూ.22,794 కోట్ల చెక్కు




**హైదరాబాద్, మార్చి 8:**
రాబోయే రోజుల్లో ప్రతి మండల కేంద్రంలో మహిళా స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో రైస్ మిల్లులు, గోదాములు ఏర్పాటు చేసే బాధ్యతను తాను తీసుకుంటానని సీఎం రేవంత్ చెప్పారు. ఐకేపీ కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తున్న వడ్లను రాబోయే రోజుల్లో వారే నిల్వ చేసుకునేలా స్థలాలు ఇచ్చి, గోదాములు కట్టిస్తామని తెలిపారు. అలాగే, ఆ వడ్లను మిల్లింగ్ చేసి రాష్ట్ర ప్రభుత్వానికి, ఎఫ్‌సీఐకి సరఫరా చేసే బాధ్యతను మహిళా సంఘాలకే అప్పగిస్తామని వెల్లడించారు. ఇందుకు మండలానికో రైస్ మిల్లును నిర్మించి మహిళా సంఘాలకు ఇస్తామని తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మంత్రి సీతక్క అధ్యక్షతన సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో లక్షమంది మహిళలతో శనివారం నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సమావేశంలో ఆయన 'ఇందిరా మహిళా శక్తి మిషన్-2025' పాలసీని ఆవిష్కరించారు. 2,82,552 మహిళా సంఘాలకు రూ.22,794 కోట్ల చెక్కును అందజేశారు. మహిళలకు 31 పెట్రోల్ బంకులు, 128 సోలార్ ప్లాంట్స్ అందించారు. మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు లోన్ బీమా, ప్రమాద బీమా పథకాల కింద రూ.44.80 కోట్ల చెక్కును అందజేశారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో టీజీఎసఆర్టీసీలో నడిపే 20 బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా.. 'కోటి మందిని కోటీశ్వరులను చేద్దామా!?' అంటూ మహిళలతో నినాదాలు చేయించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. "ఐకేపీ కేంద్రాల నుంచి వడ్లు తీసుకుంటున్న కొందరు మిల్లర్లు పంది కొక్కుల్లా వాటిని కాజేస్తున్నారు. వాటిని తిరిగి ఇవ్వడం లేదు. లెక్కలూ చెప్పడం లేదు. ఆ దొంగలను వదలం. వారికి బుద్ధి చెబుతాం. అదే సమయంలో, రైస్ మిల్లులు, గోదాములు నిర్మించేలా మహిళా సంఘాలను ప్రోత్సహిస్తాం. ప్రభుత్వమే స్థలం ఇవ్వడంతోపాటు వాటి నిర్మాణాలకు అవసరమైన రుణాలూ ఇప్పిస్తుంది. తద్వారా దొంగలకు గుణపాఠం చెప్పినట్లు అవుతుంది. ఒక అన్నగా ఇది నా బాధ్యత" అని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలోని రెసిడెన్షియల్ పాఠశాలలు, కాలేజీల్లో విద్యార్థులకు పౌష్టికాహారం మహిళా సంఘాల నుంచి సరఫరా చేయాలని నిర్ణయించామని చెబుతూ.. అందుకు ఓ విధానాన్ని రూపొందించే బాధ్యతను సీఎసకు, సెర్ప్ సీఈవోకు అప్పగించారు. "ఎస్ఎల్‌బీసీలో టన్నెల్ కూలి మనుషులు చనిపోతే బీఆర్ఎస్ నాయకులు పైశాచిక ఆనందం పొందుతున్నారు. రోడ్డు ప్రమాదంలో ఎవరైనా చనిపోయినా.. కాలేజీ కూలినా.. పంట ఎండినా.. రేవంత్‌ను తిట్టవచ్చంటూ నన్ను తిట్టడంలో పైశాచిక ఆనందం పొందుతున్నారు. వాళ్లు ఎందుకంత పైశాచిక ఆనందం పొందుతున్నారు.

## బీఆర్ఎస్ పాలకులు పందికొక్కుల్లా తిన్నారు


**ఏ రోజూ ఆడబిడ్డలను పట్టించుకోలేదు**

**పరేడ్ గ్రౌండ్ మహిళా శక్తి సభలో భట్టి**



**హైదరాబాద్, మార్చి 8:**
పదేళ్ల పాలనలో రాష్ట్ర ఆదాయం, చేసిన రూ.7 లక్షల కోట్ల అప్పుల సొమ్మును బీఆర్ఎస్ పాలకులు పందికొక్కుల్లా తిన్నారు తప్ప.. ఏ రోజూ మహిళా అభ్యున్నతి, డ్వాక్రా సంఘాల అభివృద్ధి గురించి పట్టించుకోలేదని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ధ్వజమెత్తారు. ఇందిరా మహిళా శక్తి సభలో ఆయన మాట్లాడారు. 2004 నుంచి 2014 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేసిందని చెప్పారు. వడ్డీ లేని రుణాలు ఇచ్చి కంటికి రెప్పలా కాపాడుకున్నామని, ఉమ్మడి రాష్ట్రంలో ప్రారంభించిన ఇందిరా క్రాంతి పథకాన్ని(ఐకేపీ) గత బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. స్వయం సహాయక సంఘాల గురించి మాట్లాడటానికి అసెంబ్లీలో ప్రతిపక్ష పార్టీ నాయకులకు సమయం ఇవ్వకుండా నియంతృత్వంగా వ్యవహరించారని మండిపడ్డారు. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా ఈ ఏడాది రూ.20 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని తాము నిర్ణయిస్తే.. ఇది సాధ్యమేనా..? అంటూ హేళన చేశారని అన్నారు. పదేళ్లలో రాష్ట్ర ఆదాయం, అప్పుల సొమ్మును పందికొక్కుల్లా తిన్నారు తప్ప.. మహిళా సంఘాలకు కనీసం రూ.10 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇవ్వలేదన్నారు.


## కాలిఫోర్నియా గవర్నర్ రేసులో కమలాహారిస్..?



**అమెరికా :** అమెరికా మాజీ ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ కాలిఫోర్నియా గవర్నర్ పదవికి పోటీపడుతున్నట్లు తెలిసింది. ఈ వేసవి చివరి వరకు దీనిపై నిర్ణయం ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు కమలా హారిస్ దగ్గరి వ్యక్తులను ఉటంకిస్తూ అమెరికా మీడియాలో వరుస కథనాలు వస్తున్నాయి. కాగా, గతేడాది నవంబర్‌లో జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో కమలా హారిస్ అధ్యక్షురాలి పదవికి పోటీ పడిన విషయం తెలిసిందే. డెమోక్రటిక్ పార్టీ అధ్యక్ష అభ్యర్థిగా బరిలోకి దిగిన కమలా హారిస్.. ట్రంప్ చేతిలో ఓడిపోయారు. ఇక అప్పటి నుంచి ఆమె బయట ఎక్కువగా కనిపించడం లేదు. ఈ నేపథ్యంలో తన రాజకీయ భవిష్యత్తుపై కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. తన సొంత రాష్ట్రం కాలిఫోర్నియా గవర్నర్ పదవికి పోటీ పడుతున్నట్లు సమాచారం. దీనిపై ఆమె త్వరలోనే నిర్ణయం ప్రకటించనున్నట్లు సదరు కథనాలు పేర్కొంటున్నాయి. కాలిఫోర్నియా గవర్నర్ ఎన్నికలు వచ్చే ఏడాది జూన్‌లో జరగనున్నాయి.

## కాంగ్రెస్‌లో ఉంటూ బీజేపీ కోసం పనిచేస్తున్నారు

**సొంత పార్టీ నేతలపై రాహుల్ సంచలన ఆరోపణలు**



**గుజరాత్ :** సొంత పార్టీ నేతలపై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. గుజరాత్ కాంగ్రెస్ లోని కొందరు నేతలు బీజేపీకి బీటీమ్‌గా పనిచేస్తున్నారని ఆరోపించారు. బీజేపీతో కలిసి పనిచేసే వారిని పార్టీ నుంచి బహిష్కరిస్తామని హెచ్చరించారు. గుజరాత్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి రాహుల్ ప్రసంగించారు. రాష్ట్రంలో మన బాధ్యతలను నెరవేర్చనంత వరకూ అధికారం ఇవ్వాలని గుజరాత్ ప్రజలను అడగకూడదని వ్యాఖ్యానించారు. గుజరాత్‌లో కాంగ్రెస్ పార్టీ రాణించాలంటే%ా% కాంగ్రెస్ పార్టీలో ఉంటూ బీజేపీకి మద్దతిస్తున్న వారిని తొలగించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. 'గుజరాత్‌లో సగం మంది కాంగ్రెస్ నేతలు బీజేపీతో చేతులు కలిపారు. కమలం పార్టీకి అనుకూలంగా పనిచేస్తున్నారు. అలాంటి వారిని బయటకు పంపుతాం. దశాబ్దాలుగా కాంగ్రెస్ అధికారంలో లేని బీజేపీ పాలిత రాష్ట్రంలో పార్టీని ప్రక్షాళన చేయడానికి అవసరమైతే 40 మంది నాయకులను తొలగించడానికి కూడా సిద్ధంగా ఉన్నాం' అని రాహుల్ వ్యాఖ్యానించారు.

# మహిళల భద్రతకు పెద్దపీట

**అతివలకు బీఎన్ఎస్ రక్షణ ఛత్రం.. పడతులపై నేరాలకు పాల్పడితే ఉరే**

**ప్రపంచంలో నేనే అధిక సంపన్నుడిని**

**కోట్ల మంది మహిళామణుల ఆశీస్సులు నా సొంతం.. అవే నా సంపద, బలం**


**మహిళా దినోత్సవ సభలో ప్రధాని మోదీ**



**నవ్‌సారి, మార్చి 8:** మహిళల భద్రతకు తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ప్రధాని మోదీ ఉద్ఘాటించారు. వారిపై జరిగే నేరాల కట్టడికి కఠిన చట్టాలు రూపొందించడంతోపాటు నియమ, నిబంధనలను కూడా కఠినతరం చేశామని వెల్లడించారు. మహిళలపై అత్యాచారానికి పాల్పడడం సహా అమానుషాలకు ఒడిగట్టే వారికి ఉరిశిక్ష విధించేలా చట్టాలను రూపొందించినట్టు తెలిపారు. బ్రిటీష్ కాలంనాటి ఐపీసీ సెక్షన్ స్థానంలో తీసుకువచ్చిన భారతీయ న్యాయ సంహిత(బీఎన్ఎస్).. మహిళలకు రక్షణ కవచంగా మారిందన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని గుజరాత్‌లోని నవ్‌సారి జిల్లాలో ఉన్న వాంసి బోర్సి గ్రామంలో శనివారం నిర్వహించిన మహిళా దినోత్సవంలో ప్రధాని మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళల నేతృత్వంలో దేశం వేగవంతమైన పురోభివృద్ధి దిశగా దూసుకుపోతోందన్నారు. "మహిళలపై అత్యాచారాలు, అమానుషాలకు పాల్పడేవారికి ఉరిశిక్ష విధించేలా మా ప్రభుత్వం చట్టాలు తీసుకువచ్చింది. బాధిత మహిళలకు సత్వర న్యాయం జరిగేలా ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేశాం. దేశవ్యాప్తంగా మరో 800 కోర్టులను ఏర్పాటు చేయనున్నాం. బీఎన్ఎసలో మహిళలు, చిన్నారుల భద్రత కోసం ఒక ప్రత్యేక అధ్యాయాన్ని జోడించాం" అని ప్రధాని వివరించారు. బాధితులకు సత్వర న్యాయం అందని ద్రాక్ష అనే మాట గతంలో వినిపించేదని, కానీ, నూతన చట్టాల ద్వారా దారుణమైన కేసుల్లో విచారణను 60 రోజుల్లోనే పూర్తి చేయాలని, 45 రోజుల్లోనే తీర్పులు వెలువరించాలని స్పష్టంగా పేర్కొన్నట్టు తెలిపారు. కొత్త చట్టాల ద్వారా దేశంలో ఎక్కడైనా 'ఈ-ఎఫఐఆర్' నమోదు చేసే సౌలభ్యం అందుబాటులోకి వచ్చిందని, లైంగిక వేధింపులు ఎదుర్కొనే మహిళలు.. జీరో ఎఫ్ఐఆర్‌లను ఎక్కడైనా నమోదు చేయొచ్చని తెలిపారు. అత్యాచార బాధితుల వాంగ్మూలాలను ఆడియో, వీడియో మాధ్యమాల్లో కూడా నమోదు చేయొచ్చని చెప్పారు.

**ప్రపంచంలోనే అధిక సంపన్నుడిని!**
ప్రపంచంలోనే తాను అధిక సంపన్నుడినని ప్రధాని మోదీ చమత్కరించారు. "ఔను! ప్రపంచంలోనే నేను అధిక సంపన్నుడిని. అయితే.. ధనం రూపంలో సంపన్నుడిని కాదు. కోట్లాది మంది తల్లులు, సోదరీమణులు, కుమార్తెల ఆశీస్సుల కారణంగా నేను అధిక సంపన్నుడిని. వారి ఆశీర్వాదాలే నాకు ఎనలేని శక్తి. అదే మూలధనం, అదే రక్షణ కవచం" అని ప్రధాని వ్యాఖ్యానించారు.

## కుటుంబాన్ని చిదిమేసిన కారు ప్రమాదం..



మహబూబాబాద్ : వరంగల్ జిల్లాలో కారు అదుపుతప్పి ఎస్సారెస్పీ కాలువలో పడిన ఘటనలో గల్లంతైన తండ్రీ, కుమార్తెల మృతదేహాలు లభ్యమయ్యాయి. ప్రమాదం జరిగిన ప్రాంతానికి 200 మీటర్ల దూరంలో కారులోనే తండ్రీ కుమార్తెల మృతదేహాలు లభించాయి. కారును బయటికి లాగి మృతదేహాలను వెలికితీశారు. శనివారం ఉదయం వరంగల్ జిల్లా సంగెం మండలం తీగరాజుపల్లి వంతెనపై కారు అదుపుతప్పి ఎస్సారెస్పీ కాలువలో పడిపోయింది. మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం మేచరాజుపల్లి గ్రామానికి చెందిన దంపతులు తమ ఇద్దరు పిల్లలతో కారులో వరంగల్ వైపు వెళ్తుండగా ప్రమాదం జరిగింది. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు, పోలీసులు రంగంలోకి దిగి రెండేళ్ల బాలుడి మృతదేహాన్ని వెలికితీశారు. బాలుడి తల్లిని ప్రాణాలతో కాపాడారు. తండ్రి, కుమార్తె గల్లంతయ్యారు. వారి కోసం గజ ఈతగాళ్లు, పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఉదయం గాలించారు. ఎట్టకేలకు తండ్రీకుమార్తెల మృతదేహాలను వెలికి తీశారు. ఎల్ఐసీ డెవలప్‌మెంట్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న సోమారపు ప్రవీణ్ కుమార్ (30) ఇవాళ ఉదయం తన భార్య క్రిష్ణవేణి, కుమార్తె చైత్రసాయి (4), కుమారుడు సాయివర్ధన్ (2) తో కలిసి వెళుతుండగా ఛాతిలో నొప్పి రావడంతో కారుపై నియంత్రణ కోల్పోయినట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. మృతదేహాల గాలింపును సులభతరం చేయడం కోసం పరవళ్లు తొక్కుతున్న ఎస్సారెస్పీ నీళ్లు మహబూబాబాద్‌కు మళ్లించారు. ఇన్‌స్పెక్టర్ పార్వతి రెస్క్యూ ఆపరేషన్‌ను పర్యవేక్షించారు. ఘటనపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కొన్నాళ్ల క్రితం కూడా ఇదే ప్రదేశంలో ఇలాంటి ప్రమాదమే జరిగిందని చెప్పారు. ఈ ప్రమాద ఘటనతో మేచరాజుపల్లిలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## కన్యారావు కేసులో బిగ్ ట్విస్ట్

బెంగళూరు: బంగారం అక్రమ రవాణా కేసు లో కన్నడ నటి రన్యారావు కేసు కీలక మలుపు తిరిగింది. కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐ రంగంలోకి దిగింది. ఆమెపై సీబీఐ అధికారులు కేసు నమోదు చేశారు. దాంతో వారు త్వరలోనే రన్యారావును విచారించే అవకాశం ఉంది. అలాగే దేశంలోని వివిధ విమానాశ్రయాల ద్వారా విదేశాల నుంచి ఇండియాలోకి అక్రమంగా బంగారం తరలిస్తున్న స్మగ్లర్లపై కేసు నమోదు చేసింది. రన్యారావు అరెస్టు వెలుగులోకి రావడంతో మరిన్ని స్మగ్లింగ్ నెట్‌వర్క్‌లు అక్రమంగా ఇండియాకు బంగారం తరలించే అవకాశాలపై సీబీఐని డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ అప్రమత్తం చేసిన నేపథ్యంలో సీబీఐ కార్యాచరణకు దిగింది. దుబాయ్ నుంచి బెంగళూరు కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయంలో దిగిన రన్యారావును గత సోమవారం రాత్రి డీఆర్ఐ అధికారులు అరెస్టు చేశారు. ఆమె నుంచి 14.2 కిలోల అక్రమ బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు.

తాను తరచు దుబాయ్, అమెరికా, యూరప్ వెళ్లేదాన్నని డీఆర్ఏ విచారణలో రన్యారావు అంగీకరించినట్టు తెలుస్తోంది. ఈ క్రమంలో రన్యారావు వెనుక అక్రమ స్మగ్లింగ్ నెట్‌వర్క్ ఏదైనా ఉందా అనే కోణం నుంచి ప్రస్తుతం డీఆర్ఐ ఆరా తీస్తోంది. ఆర్థికనేరాల ప్రత్యేక న్యాయస్థానం అనుమతితో ఆమె ల్యాప్‌టాప్‌లు, ఫోన్లు జప్తుచేసుకుని ఫోరెన్సిక్ ప్రయోగశాలకు పంపించింది. ప్రస్తుతం డీఆర్ఐ అధికారుల కస్టడీలోనే ఉన్న రన్యారావును.. అక్కడి విచారణ అనంతరం సీబీఐ అధికారులు అదుపులోకి తీసుకునే అవకాశం ఉంది. ఆమె కాల్‌డేటాలోని వివరాల ఆధారంగా ఢిల్లీ, ముంబయిలోనూ సీబీఐ అధికారులు దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిసింది.

విదేశాల నుంచి బంగారం అక్రమ రవాణాకు సహకరిస్తున్న స్మగర్ల నేషనల్ నెట్‌వర్క్‌ను కనిపెట్టడంతో పాటు విమానాశ్రయాల వల్ల వీరికి ఎవరి నుంచి సహకారం అందుతోందనే విషయాలపై సీబీఐ దర్యాప్తు జరుపనుంది. కస్టమ్స్, పోలీస్, విమానాశ్రయ అధికారులతో సహా ప్రభుత్వాధికారుల ప్రమేయంపై ఆరా తీయనుంది.

# జనం నడ్డివిరుస్తున్న వడ్డీ వ్యాపారులు పంజా..

## గోరంత అప్పు కొండంత వడ్డీ



**తొలి సమయం కొత్తగూడెం జిల్లా మార్చి 8:**
మండలంలో చాలా కాలంగా అధిక వడ్డీ వ్యాపారం, గిరిగిరి దందా జోరుగా సాగుతోంది. రాను రాను వడ్డీ వ్యాపారుల ఆగడాలు మితి మీరిపోతున్నాయి. గోరంత అప్పు ఇచ్చి కొండంత వడ్డీ వసూలు చేస్తున్నారు. ఎదుటివారి అవసరాలు, కష్టాలు ఆసరాగా చేసుకుని వడ్డీ వ్యాపారులు పడగ విప్పుతున్నారు. మండలంలో వడ్డీ వ్యాపారం వల్ల గతంలో ఎన్నో కుటుంబాలు నష్టపోయాయి. వీరి వడ్డీ మాత్రం మారడం లేదు. అధిక వడ్డీ వసూలు చేస్తూ బాధితులకు నరకయాతన చూపిస్తున్నారు. 5 నుంచి 10 వరకు వడ్డీకి అప్పులు ఇస్తున్నారు. అధిక వడ్డీ కట్టలేక అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్న పరిస్థితి. సులభ వాయిదా పద్ధతిలో చెల్లించవచ్చు అంటూ ఆశ చూపుతూ అక్రమ వ్యాపారం కొనసాగిస్తున్నారు. ఇందులో గిరిగిరి దందా నడిపే వారే అధికంగా ఉన్నారు. వీరిని ఎక్కువగా చిరు వ్యాపారులు ఆశ్రయిస్తున్నారు.రూ. 10 వేలు అప్పుగా కావాలనుకున్న వారికి వెయ్యి కోత విధించి తొమ్మిది వేలు ఇస్తున్నారు. వీరి నుంచి రోజుకు వంద చొప్పున 90 రోజుల్లో రూ. 10 వేలు వసూలు చేస్తున్నారు. మరికొంతమంది వంద రూపాయలకు ఐదు నుంచి 10 చొప్పున వడ్డీ వసూళ్లకు పాల్పడుతున్నారు. వారానికి కొంత చెల్లిస్తే సరిపోతుంది అంటూ మూడు నెలల కాలపరిమితి విధిస్తున్నారు. కానీ చివరికి మొత్తం చెల్లించేటప్పటికీ తీసుకున్న దాని కంటే మూడింతలు ఎక్కువగా చెల్లించవలసిన పరిస్థితి ఎదురవుతున్నది. ఎందుకు ఇంత వసూలు చేస్తున్నారని ప్రశ్నిస్తే ఇది వడ్డీ వ్యాపారం ఇలానే ఉంటుందని బెదిరిస్తున్నట్లుగా సమాచారం. ఒకవేళ చెల్లించకపోతే మీరు ఇచ్చిన ప్రాంసరీ నోటు, మీరు సంతకం చేసిన చెక్ మా వద్ద ఉన్నాయంటూ బెదిరింపులకు పాల్పడుతున్నట్లుగా తెలుస్తోంది.

**దర్జాగా వడ్డీదందా...**
దర్జాగా వడ్డి దందా నిర్వహిస్తున్న అక్రమ వడ్డీ వ్యాపారులు తమ దందాను ఎలాంటి ఆటంకం లేకుండా కొనసాగిస్తున్నారు. అత్యధికులు అనుమతి లేకుండానే ఈ దందా సాగిస్తున్నారు. మనీ లెండింగ్ చట్టానికి తూట్లు పొడుస్తున్నారు. వీక్లీ ఫైనాన్స్ అంటూ గ్రామాల్లో కూడా వడ్డీ వ్యాపారం విస్తరించింది. ఇతర జిల్లాల నుంచి వచ్చిన వడ్డీ వ్యాపారులు కూడా మండలంలోని చుట్టుపక్కల గ్రామీణ ప్రాంతాల్లో వడ్డీ వ్యాపారం కొనసాగిస్తున్నారు. వడ్డీ వ్యాపారుల బాధితులలో అత్యధికంగా రైతులు, చిరు వ్యాపారులే ఉంటున్నారు.

**నిబంధనలు ఏం చెబుతున్నాయి..**
వడ్డీ వ్యాపారం చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక నిబంధనలు విధించింది. వడ్డీ తీసుకునే ప్రజలపై భారం పడకుండా ఇబ్బందులు కలగకుండా చట్టాలను రూపొందించింది. దీనికోసం మనీ లెండింగ్ యాక్ట్ ను అమలులోకి తెచ్చింది. ఈ చట్టం ప్రకారం ప్రభుత్వ అనుమతి తీసుకుంటేనే వడ్డీ వ్యాపారం చేయవచ్చు. దీనికోసం స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద ఫారాలు పూరించి పేరు నమోదు చేయించుకోవాలి. వడ్డీ ఏడాదికి నిర్ణిత శాతం లోపు మాత్రమే తీసుకోవాలి. ఎన్ని నెలలు వడ్డీ ఇస్తారు దాన్ని మినహాయించుకోవాలి. ఏటా లెక్కల అధికారులు వీరి లావాదేవీలను పరిశీలించాలి. దీనికి తోడు ఈ వ్యాపారానికి ఆదాయ పన్ను చెల్లించాలి. ఎక్కడా కూడా వ్యాపారులు ఈ అనుమతులు తీసుకోవడం లేదు.

**కుదువలో ఖాళీ చెక్కులు, ప్రామిసరీ నోట్లు, ఏటీఎం కార్డులు..**
కొందరు వడ్డీ వ్యాపారుల్లో ఖాళీ చెక్కులు, ప్రామిసరీ నోట్లు, ఏటీఎం కార్డులు, బంగారు ఆభరణాలు, పట్టాదారు పాసు పుస్తకాలు, ఇల్లు, ఖాళీ స్థలాలు, వాహనాలు కుదపెట్టుకొని ఇచ్చే దళారులే అత్యధికంగా ఉన్నారు. తమ వద్దకు వచ్చే చిరు వ్యాపారులు రైతులకు ఎలాంటి అనుమతులు తీసుకోకుండానే వడ్డీకి డబ్బులు ఇస్తున్నారు. ఈ వ్యాపారులు 25 నుంచి 30% వడ్డీ వసూలు చేస్తూ చిరు వ్యాపారుల రైతుల రక్తం పిండుతున్నారు. కొంతమంది దళారులు ఎలాంటి అనుమతులు లేకుండా చిరు వ్యాపారులకు, రైతులకు అప్పులు ఇస్తు ముక్కు పిండి వసూలు చేస్తున్నారు.

**వడ్డీ వ్యాపారం పేదోడిపై భారం...**
అప్పు తీసుకున్న వారు సకాలంలో సకాలంలో చెల్లింపులు చేయకపోతే బెదిరింపులకు వేధింపులకు గురి చేస్తున్నారు. వ్యాపారం చేసుకునే చోట అవమానించడం జరుగుతున్నది. డబ్బులు చెల్లించకపోతే బజారుకీరుస్తామని పరువుకు భంగం వాటిల్లెలా ప్రవర్తించడం వంటివి చేస్తున్నారు. వీరి ఆగడాలు తాళలేక ఇల్లు వదిలి వెళుతున్న సంఘటనలు కూడా ఉన్నాయి. తీసుకున్న అప్పుకు అధిక వడ్డీలు చెల్లించలేకపోతున్నారు. దీంతో వడ్డీ వ్యాపారులు కూలీలపై భౌతిక దాడులకు కూడా తెగబడుతున్నారని తెలియ వచ్చింది. ఈ విషయాన్ని ఎవరికైనా చెప్పుకుంటే తమ పరువు పోతుంది అన్న ఉద్దేశంతో ఎంత వడ్డీ అయినా చెల్లించక తప్పడం లేదంటూ ఆవేదన చెందుతున్నారు. మండల కేంద్రంలో రోజుకు చొప్పున వారానికి ఏడు రోజులు వీరి వ్యాపారం మూడు అప్పులు,ఆరు వడ్డీలుగా కొనసాగుతోంది మండల కేంద్రంలో జరుగుతున్న ఈ దందా గురించి అధికారులకు తెలిసినప్పటికీ పట్టించుకోవడంలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అధిక వడ్డీలు వసూలు చేస్తున్న వ్యాపారుల నుంచి కాపాడాలని అప్పుబాధితులు కోరుకుంటున్నారు.

# లోక్ అదాలతే అంతిమ తీర్పు

## ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి

**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 8**
ఇల్లందు కోర్టు ఆవరణంలో ఇల్లందు న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి ఇల్లందు మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ మాట్లాడుతూ లోక్ అదాలత్ రాజీ పడినట్లయితే ఇరువర్గాలు గెలిచినట్టే అని తద్వారా ఎంతో విలువైన కాలాన్ని డబ్బుని ఆదా చేసుకున్న వారు అవుతారని, లోక్ అదాలత్ లో రాజీ పడిన కేసులకు చట్టబద్ధత ఉంటుందని, పై కోర్టుకు వెళ్లి అప్పీల్ చేసుకునే అవకాశం ఉండదని, లోక్ అదాలతే అంతిమ తీర్పు కనుక కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తెలిపినారు.
ఈరోజు లోక్ అదాలత్ లో పరిష్కరించబడ్డ కేసులు వివరాలు
1) పోలీస్ కేసులు=71 2) మనోవర్తి కేసులు =5 3) గృహహింస కేసులు=3 4) సివిల్ కేసులు=6 5) ఎక్సైజ్ కేసులు=11 6) ఎస్. టి. సి కేసులు=188 7) పి.ఎ.ల్ సి కేసులు=138 మొత్తం=422 కోర్టు ఆవరణంలో శరత్ మ్యాక్స్ ఐ కేర్ విజన్ నిర్వహించిన ఉచిత నేత్ర పరీక్షలు కార్యక్రమాన్ని రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించి నేత్ర పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం కోర్టు హాల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇల్లందు



బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం కక్షిదారుల కోసం చేసిన పులిహోర పొట్లాలు జడ్జి చేతుల మీదుగా పంపిణీ చేసినారు. ఈ కార్యక్రమాల్లో జడ్జితో పాటు ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బి. రవికుమార్ నాయక్ ప్రధాన కార్యదర్శి కె. ఉమ మహేశ్వరరావు, సంయుక్త కార్యదర్శి కీర్తి కార్తిక్, సీనియర్ న్యాయవాదులు జూనియర్ న్యాయవాదులు, బ్యాంకు సిబ్బంది, ఇల్లందు డిఎస్పి, సిఐ, పోలీస్ సిబ్బంది, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పొద్దుటూరు నాగేష్, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవం

**మహిళా సాధికారత, మహిళ అభ్యున్నతి కోసం ప్రజా ప్రభుత్వం, రేవంత్ రెడ్డి సర్కార్ నిరంతర కృషి : మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దేవి ప్రసన్న**

**అన్ని రంగాలలో మహిళలదే కీలక పాత్ర**

**మహిళా శక్తిని కొనియాడిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఆళ్లమురళి,ఊకంటి గోపాలరావు, నాగ సీతారాములు**

**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 8**
అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కొత్తగూడెం విద్యానగర్ కాలనీలో రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనన్న క్యాంపు కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలను మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దేవి ప్రసన్న అధ్యక్షత వహించి మాట్లాడుతూ.. రాష్ట్రంలో మహిళా సాధికారత కోసం మహిళా అభ్యున్నతి కోసం కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలని ఆకాంక్షతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సారధ్యంలో నిరంతర కృషి సాగిస్తుందని చెప్పారు. 75 ఏళ్ల స్వతంత్ర భారతా వనిలో ఇంకా మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు వేధింపులు కు వ్యతిరేకంగా, మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్ల బిల్లు సాధన కోసం మహిళా కాంగ్రెస్ నిరంతరం పోరాడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా హాజరైన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆళ్ళ మురళి, ఊకంటి గోపాలరావు, నాగ సీతారాములు, సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంతరావు, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ ,సెంట్రల్ రైల్వే బోర్డు మెంబర్ వై. శ్రీనివాస్ రెడ్డి, చింతలపూడి రాజశేఖర్ తదితరులు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో



ముందుకు సాగాలని, స్త్రీ లేనిదే సమాజ పురోగతి లేదని, స్త్రీ దైవంతో సమానమని తల్లిగా, చెల్లిగా, అక్కగా, స్త్రీలను గౌరవించాలని ప్రతి మగాడి విజయం వెనుక స్త్రీ శక్తి కీలకమని, శ్రీ లేనిదే కుటుంబ వ్యవస్థ లేదని, స్త్రీ ఔన్నత్యాన్ని కొనియాడారు. మహిళా సమస్యల పరిష్కారం కోసం మహిళా కాంగ్రెస్ సాగించే ఉద్యమాలకు కాంగ్రెస్ పార్టీ అన్నివేళలా అన్ని రకాలుగా అండగా నిలుస్తుందని వారు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా కేక్ కటింగ్ తో పాటు స్వీట్లు పంచుకున్నారు మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దేవి ప్రసన్నను నాయకులు పూలమాలలు వేసి సాల్వాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ నాయకులు బాలిశెట్టి సత్యభామ మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు కొల్లు పద్మ, రుక్మిణి, భద్రమ్మ, తాటి పద్మ , అనూష, రమాదేవి, వాణి రెడ్డి ,పుష్ప ,హైమ, స్వాతి రెడ్డి ,దివ్య, సుప్రియ, విద్య, విజయలక్ష్మి ,పుష్ప, శాంతి ఉమా, మరియు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పీతాంబరం ,సుందర్ రాజ్, కనకరాజు, జానీ భాష ,హరి సింగ్, బాల ప్రసాద్, కనుకుంట శ్రీనివాస్, వాసు, సత్యనారాయణ రెడ్డి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# ముస్లింలకు ఇఫ్తార్ దావత్



**తొర్రూరు తొలి సమయం మార్చి 8:**
తొర్రూరు మండలం కర్కాల గ్రామంలోని ముస్లిం సోదరి. సోదరులకు ముస్లింల పవిత్ర మాసం రంజాన్ పండుగ సందర్భంగా కర్కాల కాంగ్రెస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ముస్లిం సోదరులందరికీ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు హిందూ ముస్లింలు కలిసికట్టుగా ఉండాలని ఎప్పుడూ గ్రామాలలో మన ఏకమై నిత్యం ప్రజలలో మంచి పనులకు సహకరిస్తూ అల్లా కృప వల్ల అందరూ చల్లగా ఉండాలని కోరుకునే కర్కాల గ్రామంలోని ముస్లింలకు ఇఫ్తార్ దావత్ ఏర్పాటుచేసిన గ్రామ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు

# ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలి !

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

**ప్రభుత్వ డిగ్రీ కళాశాల 2025-26**

**విద్యా సంవత్సరానికి ప్రవేశాల వాల్ పోస్టర్ ఆవిష్కరణ..**



**తొలి సమయం భద్రాది కొత్తగూడెం జిల్లా మార్చి 8**
పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటామస్) లో 2025-26 విద్యా సంవత్సరానికి అడ్మిషన్ల కొరకు ప్రచార వాల్ పోస్టర్ ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటామాస్ గుర్తింపుతో మంచి ఫలితాలను సాధిస్తుందని అన్నారు. అనుభవం గల డాక్టరేట్ పొందిన ప్రొఫెసర్ల సాధ్యంలో మంచి ఫలితాలను సాధిస్తుందని తెలిపారు. విశాలమైన క్రీడా మైదానం అన్ని వసతులతో లేబరేటరీ విశాలమైన తరగతి గదులు లైబ్రరీ తదితర అవకాశాలతో విద్యనందిస్తున్నాం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉన్న సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డిగ్రీ విద్య కోసం సుదీర్ఘ ప్రాంతాలకు వెళ్లకుండా జిల్లాలోని ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలను సద్వినియోగం చేసుకొని ఫలితాలను సాధించాలని విద్యార్థులకు సూచించారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి పద్మ మరియు కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జె మాధవి అకాడమిక్ కోఆర్డినేటర్ డి రమేష్ డాక్టర్ వేముల కామేశ్వరరావు కళాశాల ఇంచార్జ్ పిడి పొట్లపువ్వు శ్రీనివాసరావు డాక్టర్ ఎన్ శ్రీదేవి విమల దీపిక హారిక మరియు ఇతర అధ్యాపక బృందం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దు: ఎస్సై కుశ కుమార్



**తొలిసమయం మహబూబాబాద్ / కొత్తగూడ మార్చి 08**
మైనర్ బాల బాలికలు వాహనాలు నడిపితే కఠిన చర్యలు ఉంటాయని కొత్తగూడ ఎస్ఐ కుషకుమార్ హెచ్చరించారు. శనివారం నాడు కొత్తగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని గాదె వాగు దగ్గర వాహనాల తనిఖీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు మైనర్ బాలబాలికలకు వాహనాలు ఇవ్వొద్దని, మైనర్లు ట్రాఫిక్ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. వాహనదారులకు జరిమానాలు విధించడం మా అభిమతం కాదని, రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై ఫైనులు విధిస్తామన్నారు. స్పీడ్ లేజర్ గన్, డ్రంక్ అండ్ డ్రైవ్ మిషన్ పని తీరును వివరించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే 70 శాతం ప్రమాదాల భారీ నుండి తప్పించుకోవచ్చని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు సరైన ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలని అన్నారు. మైనర్లకు వాహనాలను తల్లి, దండ్రులు ఇవ్వవద్దని అన్నారు. చట్టాలు కఠిన తరంగా ఉన్నాయని అన్నారు..ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. వాహనదారులు సరైన ధ్రువీకరణ పత్రాలు ఉండేలా చూసుకోవాలని పేర్కొన్నారు...

# స్త్రీల ప్రాధాన్యత పై ప్రతిఒక్కరు అవగాహన పెంచుకోవాలి

**స్త్రీలను గౌరవించడం మన సంస్కృతి**

**నేషనల్ హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షులు మంగళ పెల్లి హుస్సేన్**

**తొలి సమయం దేవరపల్లి మార్చి 8:**
రాజమండ్రి జిల్లా సిపిఐ ఎంఎల్ శ్రీ శక్తి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు మంగళపల్లి హుస్సేన్ ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు స్త్రీల ప్రాదాన్యత పట్ల అవగాహన పెంచుకోవాలి అన్నారు. స్త్రీలను గౌరవించడం మన సంస్కృతిలో ముఖ్య భాగం అన్నారు వివిధ రంగాలలో సామాజిక సేవ చేస్తున్న వారికి అభినందన సర్టిఫికెట్ ప్రధానం చేశారు సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలుఅన్ని రకాలుగా హింసకు గురవుతున్నారని అన్నారు వారి హక్కులను కాపాడుకొనుటకు రాష్ట్ర ప్రభుత్వాల ప్రత్యేక చట్టాలు చేస్తూ మహిళా సాధికారత సాధించడానికి కృషి చేయాలి అన్నారు భారత రాజ్యాంగం 15,14, 16, ఆర్టికల్ స్త్రీ పురుషులు సమానత్వమేనని ఇలాంటి తారతమ్యాలు లేవని అన్నారు వృత్తిరీత్యా ఉద్యోగరీత్యా చదువులో అందరు సమానులేనని భారత రాజ్యాంగం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పొందుపరిచారు,




పలు రంగాలలో సేవలు చేస్తున్న మహిళా సంఘ ప్రతినిధులకు సన్మానం చేసి వారిని అభినందించారు ఈ కార్యక్రమంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ షేక్ షేపిక, తెలంగాణ రాష్ట్ర శ్రీరామ్ నవీన్, సుందర్ రావు, తూర్పుగోదావరి జిల్లా మరియమ్మ, గోపాలపురం నియోజకవర్గం రామకృష్ణ, కే సత్యనారాయణ వెంకటేశ్వరరావు చింతలపూడి నియోజకవర్గం, రేవూరి వెంకన్న పోలవరం కాన్సెన్సీ,గొల్లపల్లి మహేష్ దేశగనీ అశోక్, ఉమెన్ ప్రొటెక్షన్ సెల్ కందికొండ గిరిజారని, రాజశేఖర్, వివిధ సంఘాలు తదితరులు పాల్గొన్నారు,

# అమ్మకు పాదాభివందనం

**కోయ పున్నెం ధర్మప్రచారక్, ఆదివాసీ 9తెగల సమన్వయ కర్త చుంచు.రామకృష్ణ**





**తొలి సమయం మహబూబాబాద్ 8మార్చి2025 :**
అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తన స్వగ్రామం, మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం సింగారం గ్రామం లో ఉన్న ప్రకృతి వనంలో ఉన్న తన తల్లి గారికి పాదాభివందనం చేసి, ఆశీర్వాదాలు తీసుకున్నారు. తర్వాత తనకు ఉన్న వ్యవసాయ క్షేత్రంలో కాసేపు అమ్మతో, నాన్నతో ప్రకృతి సేద్యం ఆవశ్యకత గురించి మాట్లాడుతూ.. ప్రకృతిలో పంచభూతాల తర్వాత, ప్రతి ఒక్కరికీ అమ్మే ఆదారం, అందరి జన్మకు దశ దిశ అమ్మ నుండి ప్రారంభం అవుతుందని అన్నారు. మనం ఎంత్తేత్తు ఎదిగినా అందుకు కారణమైన అమ్మ త్యాగాలను వెలకట్టలేము అన్నారు. ఈ రోజు తన వ్యవసాయ క్షేత్రంలో అమ్మ చేతి వంటను ఆస్వాదిస్తూ, అమ్మ, నాన్న సాగు చేయిస్తున్న తన వ్యవసాయ క్షేత్రం లోని చిరుధాన్యాలు,కొర్ర,అలచెంత, సజ్జ, రాగి , జొన్న, పెసర, కంది లాంటి వాటితో పాటు,మామిడి కొబ్బరి,నిమ్మ, దబ్బ, అరటి,సపోటా, వెలగ, అల్లనేరేడు, స్వీట్ నిమ్మ, చింత,రామ సీతాఫలం మొదలైన అనేక పండ్లు కలిగి ఉన్నాయి. వ్యవసాయ క్షేత్రంలో తొలి సమయంతో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మాట్లాడుతూ అన్ని రంగాల్లో ఆదివాసీ మహిళలు కూడా ముందుకు రావడం సంతోషకరమని, తన బిడ్డల భవిష్యత్ కోసం క్రమశిక్షణ నేర్పే తొలి గురువు అమ్మే అని, తన బిడ్డల పై అగాయిత్యాలకు పాల్పడుతున్న వారిపై ఒక కాళికా దేవిగా గర్జించాలని, అభ్యాగుల ఆకలి తీర్చే ఒక అన్నపూర్ణా దేవిగా ఎదగాలని ఆకాంక్షిస్తూ రానున్న రోజుల్లో ఆదివాసీల అస్తిత్వం కోసం సమ్మక్క సారక్క లా , రాణీ దుర్గావతి, రాణీ కమలాపతిలా జాతికి పోరాడే స్ఫూర్తిని ఇవ్వాలని, ఆదివాసీల జీవన విధానం ప్రకృతి పర్యావరణంతో విడదీయలేని అనుబంధం కలిగి ఉంది అన్నారు. ప్రకృతి పర్యావరణం, మూగ జంతువులు అంటే తనకు ఎనలేని ప్రేమ అన్నారు. డబ్బు సంపాదన కన్నా ఈ దేశ మూల వాసులైన ఆదివాసీ తెగల సంస్కృతి సంప్రదాయాల పునరుద్ధరణ కోసం పనిచేయడం ద్వారానే, ఆదివాసీల్లో ఒక క్రమశిక్షణ , వ్యక్తిగతంగా అభివృద్ధి చెందాలనే తపన పెరుగుతుందని వివరించారు.





# డఫోడిల్స్ (సి.బి.ఎస్.ఈ ) పాఠశాలలోని మెగా ఉచిత వైద్య శిబిరం

**సమానత్వం కోసం సాగిన సమరమే ఈ మహిళా దినోత్సవం**

**డఫోడిల్స్ (సి.బి.ఎస్.ఈ ) పాఠశాల కరస్పాండెంట్ చింతల నరెందర్**

**మహిళలతో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు**






సమానత్వం కోసం సాగిన సమరమే ఈ మహిళా దినోత్సవం అని డఫోడిల్స్ (సి.బి.ఎస్.ఈ ) పాఠశాల కరస్పాండెంట్ చింతల నరెందర్ అన్నారు. శనివారం నర్సంపేట పట్టణానికి చెందిన డఫోడిల్స్ సి.బి.యస్.సి పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పాఠశాలలో ఉచిత వైద్య శిరాన్ని నిర్వచించి మహిళలతో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఎంతో ఘనంగా నిర్వహించుకుని భారీ ఎత్తున్న మెగా ఉచిత శిబిరాన్ని కరస్పాండెంట్ చింతల నరెందర్ ఆధ్వర్యంలోప్రారంభించి ప్రత్యేకంగా మహిళలకు సాధారణ పరీక్షలతో పాటు క్యాన్సర్ పై అవగాహన మరియు మధుమేహం,అధిక రక్తపోటు ఇంకా వివిధ రకాలైన పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా కావలసిన మందులు అందజేసి ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతల నరెందర్ మాట్లాడుతూ..మహిళ అబల కాదు సబల అని నేటి బాలికలు ధైర్యంగా ఆత్మ స్థైర్యంతో అన్ని రంగాలలో రాణించాలని సమానత్వం, సమాన అవకాశాలు, సాధికారతను సాధించేలా మహిళలు ముందుకు నడవాలని ఆకాంక్షించారు.మనకు జన్మనిచ్చిన తల్లులకు, మహిళా చైతన్యం, హక్కుల కోసం పోరాడిన చదువు మూలమైన తల్లి సావిత్రి బాయి పూలే, సేవకు నిలువెత్తు చిహ్నమైన మదర్ థెరిస్సా, పోరాటానికి ప్రతిరూపమైన చాకలి ఐలమ్మ, సామ్రాజ్యవాదంపై పోరాడిన మట్టిబిడ్డలు సమ్మక్క సారలమ్మకి ఇంకా వివిధ రంగాల్లో రాణించిన, రాణిస్తున్న, ప్రజా పోరాటాల్లో భాగమై శ్రమిస్తున్న ఎందరో, మరెందరో స్ఫూర్తికెరటాలైన వారందరికీ సెల్యూట్ చేస్తున్నాం. సమానత్వం కోసం సాగిన సమరమే ఈ దినోత్సవం కాబట్టి ఆకాశంలో సగ భాగమైన మహిళలు అవకాశాల్లో, అన్నిరంగాల్లో ఉన్నతంగా ఎదగాలన్నారు. శ్రమలో పుట్టి, పెరుగుతున్న శ్రామిక నారీమనులందరికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళా దినోత్సవం సందర్భంగ పాఠశాల విద్యార్థుల తల్లులతో నిర్వహించినా క్రీడా పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమములో వైద్య అధికారులు, పాఠశాల సెక్రటరీ సాయి కీర్తన రోహిత్ , ప్రధానోపాద్యాయులు అజీముద్దీన్, ఉప ప్రధానోపాధ్యాయులు సి. హెచ్ రీటా,హెచ్. ఆర్. డి విజయలక్ష్మి ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరాగా లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**తొలిసమయం, కొత్తగూడెం మార్చి 08 :**
స్థానిక కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరాగా స్కూల్ లో మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా కరస్పాండెంట్ మల్లారపు వర ప్రసాద్ హాజరై మహిళా ఉపాధ్యాయులకు శుభా కాంక్షలు తెలిపారు. మహిళలు అన్నిరంగాల్లో ఉద్యోగాలు చేస్తూ కుటుంబ పోషణలో పురుషులతో పాటు సమానంగా సంపాదిస్తూ తమ కుటుంబాలను కాపాడుకుంటూ సమాజంలో చాలా శక్తివంతంగా నిలుస్తున్నారన్నారు. ముందుగా స్కూల్ డైరెక్టర్ మల్లారపు కవిత ను శాలువాతో, జ్ఞాపికలతో, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కవిత మహిళ అయినప్పటికీ తమ పాఠశాలను, పిల్లలను,తోటి ఉపాధ్యాయులను గౌరవిస్తూ సేవాభావంతో వుంటూ ఎన్ని ఒడిదుడుకులు వస్తున్నా వాటిని ఎప్పటికప్పుడు అధిగమిస్తూ ముందుకు వెళ్తూ సమాజంలో ఓ ఉదాహరణగా నిలుస్తుంద న్నారు. అనంతరం యాజమాన్యం మిగతా ఉపాధ్యాయురాళ్లను, మహిళా ఆయమ్మలను కూడా సన్మానించి జ్ఞాపికలు అందించారు. ఈ కార్యక్రమంలో రాంబాబు, రాంసింగ్, సర్వేశ్వరరావు, అనూష, జ్యోతి, ధనలక్ష్మి, హైందవీ, హారిక, శోభ రాణి, కౌసర్, గాయత్రి, రేష్మ, నౌషిన్ తదితరులు పాల్గొన్నారు.

# సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌కు తరలి వెళ్లిన మహిళలు

**దంతాలపల్లి మండల సమాఖ్య అధ్యక్షురాలు అంకం లావణ్య**



**తొలి సమయం దంతాలపల్లి మార్చ్ 8**
దంతాలపల్లి మండలం నుండి అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి అధ్యక్షురాలు అంకం లావణ్య తో పాటు మహిళలు బస్సులో బయలుదేరి సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో జరిగే మహిళా దినోత్సవానికి హాజరుకానున్నారు. ఆర్టీసీలో మహిళా సంఘాల అద్దె బస్సులు... నేడు ప్రారంభించనున్న సీఎం రేవంత్ రెడ్డి సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లోనేడు మహిళా దినోత్సవం భారీ ఎత్తున కార్యక్రమం హాజరుకానున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నేడు (మార్చి 8) సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో భారీ ఎత్తున కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరుకానున్నారు.ఈకార్యక్రమంలో పలు పథకాలను ప్రారంభించను న్నారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో తీసుకువచ్చిన ఇందిరా మహిళా శక్తి మిషన్ ను ఆవిష్కరించనున్నారు. డ్వాక్రా సంఘాల సోలార్ విద్యుత్ ప్రాజెక్టులకు వర్చువల్ గా శంకుస్థాపన చేయనున్నారు. తద్వారా 32 జిల్లాల్లో 64 మెగావాట్ల సౌర విద్యుత్ ప్లాంట్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టనున్నారు.ఇక, ఆర్టీసీలో మహిళా సంఘాల అద్దె బస్సులను ప్రారంభించనున్నారు. అటు, మహిళలే నిర్వహించేలా 31 జిల్లాల్లో పెట్రోల్ బంకులు ప్రారంభించేందుకు చమురు సంస్థలతో నేడు ఒప్పందం కుదుర్చుకోనున్నారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల చెక్కులు అందజేయనున్నారు. 400 మంది మహిళా సంఘాల సభ్యులకు రూ.40 కోట్ల ప్రమాద బీమా చెక్కులు పంపిణీ చేస్తారు.

# ఆర్య వైశ్య సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గా మహంకాళి వెంకటేశ్వర్లు

**తొర్రూరు తొలి సమయం మార్చి 8**
సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులుగా ఇటీవల ఎన్నికైన వేంపటి వెంకటేశ్వర రావు తన జిల్లా కార్య వర్గాన్ని విస్తరించినారు.జిల్లా కార్య వర్గం లో మద్దిరాళ మండలం నుండి ఉపాధ్యక్షులు గా బ్రహ్మదేవర బిక్షం.జిల్లా సహాయదర్శకులు గామహంకాళి. సోమయ్య, మహంకాళీ ఉప్పలయ్య, మహంకాళి వెంకటేశ్వర్లు,తోట సురేష్‌లకు జిల్లా కమిటీలో స్థానం.కలిపించారు.జిల్లా కమిటీ లో స్థానం.పొందిన వారికి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండారు రాజా జిల్లా అధ్యక్షలు వెంకటేశ్వర రావు పొలిటికల్ చైర్మన్ కక్కిరేని శ్రీనివాస్ మొరిశెట్టి.శ్రీనివాస్ లు పదవులు పొందిన వారికి నియామక పత్రాలు అందజసేనారు.కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ సంగం అభివృద్ధికి అందరూ సమిష్టి కృషి చేయాలని కోరారు.



# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**సమానత్వం, సాధికారత సాధించేలా ముందుకు నడవాలి**

**కొత్తగూడ ఎస్. ఐ.కుశ కుమార్**



**తొలిసమయం మహబూబాబాద్/ కొత్తగూడ మార్చి 08**
మహిళలు అన్ని రంగాల్లో పురోగతి సాధించాలని కొత్తగూడ ఎస్ఐ కుశ కుమార్ అన్నారు.. అంతర్జాతీయ మహిళా దినోత్సవం అని పురస్కరించుకొని కొత్తగూడ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న మహిళా పోలీస్ కానిస్టేబుల్ షన్ను ను కొత్తగూడ ఎస్ఐ తన సిబ్బందితో కలిసి సన్మానించారు.. ఈ సందర్భంగా కొత్తగూడా ఎస్సై కుశ కుమార్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో పురోగతి సాధించాలన్నారు. ఆధిపత్యం, అణచివేతలు, ఆకలి, అవమానాలు, హత్యలు, అత్యాచారాలు, అసమానతలు, సామాజిక, లింగ వివక్షత లేని నూతన సమాజ నిర్మాణం కావాలని చెప్పారు. సమానత్వం, సమాన అవకాశాలు, సాధికారతను సాధించేలా మహిళలు ముందుకు నడవాలని ఆకాంక్షించారు.మనకు జన్మనిచ్చిన తల్లులకు, మహిళా చైతన్యం, హక్కుల కోసం పోరాడిన చదువు మూలమైన తల్లి సావిత్రి బాయి పూలే, సేవకు నిలువెత్తు చిహ్నమైన మదర్ థెరిస్సా, పోరాటానికి ప్రతిరూపమైన చాకలి ఐల్లవ్వ, సామ్రాజ్యవాదంపై పోరాడిన మట్టిబిడ్డలు సమ్మక్క సారలమ్మకి ఇంకా వివిధ రంగాల్లో రాణించిన, రాణిస్తున్న, ప్రజా పోరాటాల్లో భాగమై శ్రమిస్తున్న ఎందరో, మరెందరో స్ఫూర్తికెరటాలైన వారందరికీ సెల్యూట్ చేస్తున్నాం. సమానత్వం కోసం సాగిన సమరమే ఈదినోత్సవం కాబట్టి ఆకాశంలో సగ భాగమైన మహిళలు అవకాశాల్లో, అన్నిరంగాల్లో ఉన్నతంగా ఎదగాలన్నారు. శ్రమలో పుట్టి, పెరుగుతున్న శ్రామిక నారీమనులందరికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# నిగ్రహం కోల్పోతున్న నేతలు !

**హైద్రాబాద్ :** విగ్రహాల సంగతి ఎలా ఉన్నా..నేతలకు నిగ్రహం ఉండాలి. మాట్లాడేప్పుడు నిగ్రహంతో మాట్లాడాలి. ఏదిపడితే అది మాట్లాడడం సరికాదు. భాషను పరిమితి మేరకు ఉపయోగించాలి. మరీ ముఖ్యంగా అధికారంలో ఉన్నప్పుడు కొంత నిగ్రహంగా మాట్లాడాలి. ఎన్నికల సమయంలో ప్రచారం కోసం భాషను ఇష్టానుసారం ఉపయోగిస్తున్నారు. వాడరాని పదాలన్నీ వాడేస్తున్నారు. సరే ఎన్నికల ప్రసంగం కాబట్టి వదిలేద్దామని అంతా అనుకుంటారు. కానీ అధికారంలో ఉన్నా..విపక్షంలో ఉన్నా నేతలు తమ మాటల్లో తప్పులు, బూతులు, ఇతరత్రా వాడకూడని పదాలు దొర్లకుండా చూసుకోవాలి. ఎదుటివారి మీద ఎంతగా కోపం ఉన్నా..అందుకు అనుగుణంగానే భాషను ఉపయోగించాలి. ఈ విషయంలో దివంగత వాజ్‌పేయ్ ప్రసంగాలు ఆదర్శంగా తీసుకోవాలి. ఆయన ఎప్పుడూ పరుషంగా మాట్లాడిన సందర్భాలు లేవు. విమర్శలను కూడా సుతిమెత్తగా చేసేవారు. ఒకవేళ ఎవరైనా తనపై విరుచుకు పడ్డా..ఆయన అంతకు మించిన సంయమనంతో సమాధానం చెప్పేవారు. ఒకవేళ పరుషపదజాలంతో ఎవరైనా దూషిస్తే..మీకు ఇది ఉచితం కాదని సున్నితంగా హెచ్చరిక చేసేవారు. మొన్నటి ఎన్నికల సమయంలో ఎపి సిఎంగా ఉన్న జగన్, ఆయన అనుచరులు కూడా బూతులు మాట్లాడారు. తాము పదవుల్లో ఉన్నామన్న జ్ఞానం లేకుండా మాట్లాడారు. ఇలాంటివి ప్రజలు గుర్తిస్తారు. అలాగే హర్షించరని కూడా గుర్తించాలి. ఇప్పుడు తెలంగాణలో విగ్రహాల గొడవ నడుస్తోంది. గతంలో కూడా ఇలాంటిదే నడిచింది. పాలకులకు విగ్రహాల మీద ఉన్న శ్రద్ధ.. ప్రజల సమస్యలపైన లేదు. తెలంగాణ ఎన్నో సమస్యలను ఎదుర్కొంటోంది. ఇంకా వాటిని కాంగ్రెస్ గుర్తించనే లేదు. వాటిపైన దృష్టిని కాస్తా ఇప్పుడు విగ్రహాల మీదకు మరల్చారు. ఎదుటి వారితో సై అంటే సై అనేలా మాటల తూటాలు పేలుతున్నారు. తాజాగా తెలంగాణ సచివాలయం ఎదుట రాజీవ్ గాంధీ విగ్రహం వ్యవహారం ఇప్పుడు దుమారానికి కారణమయ్యింది. అక్కడ తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాలను కున్నామని బిఆర్ఎస్ వాదిస్తోంది. కానీ అక్కడ రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టాలని అధికార కాంగ్రెస్ నిర్ణయించింది. నిజానికి తెలంగాణ కోసం పోరాడిన, అమరులైన వారు ఎందరో ఉన్నారు. వారెవ్వరూ విగ్రహాలు పెట్టించుకునేంత స్థాయికి రాలేదు. ఎందుకంటే నేతలు వారి త్యాగాలను గుర్తించిన సందర్భాలు లేవు. కనీసం ప్రొఫెసర్ జయశంకర్ లాంటి వారిని కూడా గుర్తించలేదు. ఇదే సందర్భంలో ఇప్పుడు రాజీవ్ విగ్రహం పెట్టాల్సిన అవసరం లేదు. అయితే స్వామి భక్తి చాటుకోవాల్సిన అవసరం కాంగ్రెస్‌లో ఎప్పుడూ ఉంటుంది. విగ్రహాలు పెట్టడం లేదా పథకాలకు పేర్లు పెట్టడం ద్వారా కాంగ్రెస్ పెద్దలను ఎప్పుడూ కొలిచే పద్దతి ఒకటి ఉంది. కాంగ్రెస్‌లో ఇలాంటి పనులు చేస్తుండాలి. లేకపోతే అధిష్టానం కోపానికి గురికాక తప్పదు. కాంగ్రెస్‌లో నెహ్రూ వారసులను స్మరిస్తూ పోవాలి. రేవంత్ రెడ్డి కూడా ఇలా చేయాల్సిందే. చేయకుండా ఉండలేరు కూడా. అందుకే తెరపైకి రాజీవ్ విగ్రహం వచ్చి చేరింది. గతంలో వైఎస్ కూడా ఇలాగే చేశారు. చంద్రబాబు హయాంలో ఉమ్మడి ఎపిలో రాజధానిగా ఉన్న హైదరాద్ నెక్లెస్ రోడ్డును అందంగా తీర్చి దిద్దారు. పార్కులు కట్టారు. ఇలా ప్రసాద్ ఐ మాక్స్ పక్కన చక్కని సర్కిల్ ఏర్పాటు చేసి, పూలవనంగా తీర్చి దిద్దారు. వైఎస్ సిఎం అయ్యాక అక్కడ ఇందిరాగాంధీ విగ్రహం పెట్టారు. ఇప్పుడు అక్కడ ఆ విగ్రహం ఉంది. విమానాశ్రయానికి రాజీవ్ పేరు పెట్టారు. క్రికెట్ స్టేడియానికి కూడా రాజీవ్ పేరు పెట్టారు. ఇలా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందంటే స్వామిభక్తి చాటుకునేందుకు ఇలాంటి పనులన్నీ చేస్తూ పోవాలి. ఈ క్రమంలోనే ఇప్పుడు రేవంత్ వంతు వచ్చింది. అందుకే సచివాలయం ఎదుట రాజీవ్ విగ్రహం పెట్టాలని తనవంతుగా భక్తిని చాటుకునే ప్రయత్నంలో ఉన్నారు. ఈ నిర్ణయాన్ని సహజంగానే బిఆర్ఎస్ వ్యతిరేకించింది. తాము మళ్లీ అధికారంలోకి రాగానే విగ్రహాన్ని తొలగిస్తామని, రాజీవ్ పేరు ఉన్న విమానాశ్రయానికి లోకల్ లీడర్ల పేరు పెడతామని కెటిఆర్ ఘాటుగానే హెచ్చరించారు. రాజీవ్‌కు తెలంగాణకు సంబంధమేమిటని ప్రశ్నించారు. ఈ క్రమంలో సిఎం రేవంత్ రాజీవ్ జయంతి సభ వేడుకగా ఘాటు విమర్శలు చేశారు. రాజీవ్ విగ్రహం పెడితే తొలగిస్తామని కొందరు మాట్లాడుతున్నారు, 'చేతనైనే ఆ విగ్రహాన్ని టచ్ చేయండి.. అంతు చూస్తాం' అని సిఎం రేవంత్‌రెడ్డి ఘాటు విమర్శలు చేశారు. అధికారం పోయినా బిఆర్ఎస్ నాయకుల్లో కొందరికి అహంకారం తగ్గడం లేదని కూడా మండిపడ్డారు. పనిలోపనిగా సచివాలయం ఎదుట కెసిఆర్ విగ్రహాన్ని పెట్టాలని చూస్తున్నారని ఆరోపించారు. పదేళ్లు అధికారంలో ఉన్న మీరు తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఎందుకు పెట్టలేదని కూడా బిఆర్ఎస్‌ను ప్రశ్నించారు. పదేళ్లలో ఏనాడూ విగ్రహం పెట్టాలన్న ఆలోచన రాని వాళ్లకు ఈరోజు రాజీవ్ విగ్రహాన్ని పెడితే ప్రశ్నించే నైతిక హక్కు లేదని అన్నారు. డిసెంబర్ 9వ తేదీలోపు సచివాలయం ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహం కూడా పెడతామని సిఎం రేవంత్ ప్రకటించారు. ఈ విగ్రహాన్ని సచివాలయం లోపలే పెడతామని కూడా స్పష్టం చేశారు. రాజీవ్ విగ్రహాన్ని ముట్టుకోకముందే ఏమవుతుందో చూపిస్తాం అంటూ..కొంచెం పరుష పదజాలంతోనే విమర్శలు చేశారు. రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ముట్టుకోకముందే ఏమవుతుందో చూపిస్తామని హెచ్చరించారు. బిఆర్ఎస్ నాయకులు విచక్షణ కోల్పోయి అర్థం పర్థం లేని మాటలు మాట్లాడితే తెలంగాణ సమాజం సామాజిక బహిష్కరణ చేస్తుందని హెచ్చరించారు. రాజీవ్‌గాంధీ దేశం కోసం ప్రాణత్యాగం చేశారని కొనియాడారు. రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని మంగళవారం ప్రారంభించాలని ముందుగా నిర్ణయం తీసుకున్నా మని, కానీ, ఇంకా కొన్ని పనులు మిగిలి ఉండటం మూలంగా దానిని వాయిదా వేసుకున్నామని తెలిపారు. రాజీవ్ గాంధీ విగ్రహం అమరవీరుల జ్యోతి పక్కన ఉండటం సముచితం అనికూడా సమర్థించుకున్నారు. అలాగే రాజీవ్ దేశానికి చేసిన సేవల గురించి కూడా ప్రస్తావించారు. చివాలయం ముందు దొంగలకు, తాగుబోతులకు స్థానం లేదని పరోక్షంగా కెసిఆర్‌ను ఉద్దేశించి విమర్శలు కూడా చేశారు. ఇదే సందర్భంలో పలు విమర్శలు కూడా చేశారు. ఎన్నికల సమయంలో ఇలాంటి భాష వాడితే తప్పులేదు. కానీ ఇప్పుడు ఇలాంటి భాష అవసరం లేదు. అలాగే రాజీవ్ విగ్రహం కూడా అవసరం లేదు. సచివాలయం ముందు ఇంకెవరిదైనా... లేకపోతే ప్రొఫెసర్ జయశంకర్ లాంటి వారి విగ్రహం పెట్టివుంటే హుందాగా ఉండేది. తెలంగాణ ఆకాంక్షలకు అనుగుణంగా ఉండేది. రాజీవ్‌కు ఇప్పుడు కొత్తగా ఇవ్వాల్సిన గౌరవం ఏమీ లేదు.

### ఆదివాసీ మహిళా ఉద్యోగినీల ఆధ్వర్యంలో ఖమ్మం పట్టణ జయనగర్ కాలనీలో

# ఘనంగా ప్రపంచ మహిళా దినోత్సవం

**ఆదివాసీ మహిళలు విద్యా ఉద్యోగ, రాజకీయ ఆర్థిక రంగాల్లో రాణించాలి.**

**ఆదివాసీ మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు వెలుగులోకి రావడం లేదు**

**సమకాలీన సమాజంలో మన సామాజిక స్థాయి,ఆర్థిక స్వావలంబన, సాధికారిత, అభివృద్ధి పై మాట్లాడుకోవడానికి ప్రపంచ మహిళా దినోత్సవం మంచి వేదిక.**

**ప్రపంచ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడానికి శ్రమించిన ఆదివాసీ ఉద్యోగులు మరియు కోయ పున్నెం ధర్మ ప్రచారక్ చుంచు రామకృష్ణ**







**తొలి సమయం డెస్క్ మర్చి8:**
ఖమ్మం జిల్లా కేంద్రంలోని జయ నగర్ కాలనీ నందు, కోయ పున్నెం ధర్మ ప్రచారక్ , ఆదివాసీ 9 తెగల సమన్వయ కర్త చుంచు రామకృష్ణ స్వగృహంలో ఆదివాసి ఉద్యోగ మహిళల ఆధ్వర్యంలో ప్రపంచ మహిళా దినోత్సవం ఘనంగా జరిగింది. ఆదివాసీ మహిళా సాధికారత బి అభివృద్ధి అనే అంశం పై ఆదివాసీ మహిళలు డాక్టర్ ఆరెం నర్సమ్మ సభాధ్యక్షతన సమావేశం అయ్యారు. ఈ సందర్బంగా ఆదివాసి 9తెగల సమన్వయకర్త చుంచు రామకృష్ణ మాట్లాడుతూ , ఆదివాసీ మహిళాలోకం రాజకీయ ఆర్థిక సామజిక పరిస్థితులు, అభివృద్ధి పై మాట్లాడుకోవడానికి ఈరోజుని ఒక మంచి సందర్బంగా, లేదా వేదికగా ఉపయోగించుకోవాలి అన్నారు .సుమారు వంద ఏళ్ల క్రితం ఎక్కడో దేశం లో మొదలైన ఈ దినోత్సవం నేడు మన దేశంలో కూడ ఘనంగా జరుగుతుంది అన్నారు. కొన్ని వర్గాల మహిళలపై ఏమాత్రం దుస్సంగటనలు జరిగినా ప్రభుత్వం వెంటనే స్పందించి చట్ట పరమైన చర్యలు ఉంటాయి అన్నారు.అదేవిదంగా ఆదివాసీ మహిళలపై జరిగిన అమానుష దుస్సంఘటనలపై మాత్రం ప్రభుత్వ చర్యలు వేగంగా ఉండడం లేదని గుర్తు చేసారు. ఆదివాసీ మహిళలు సాధికారత పై అవగాహన పెంచుకోని ఐక్యతను చాటాలి అన్నారు, ప్రపంచ మహిళా దినోత్సవాన్ని అన్ని ఆదివాసి సంఘాలు రాష్ట్రమంతా జరుపుకుంటున్నాయని అన్నారు . ఖమ్మంలో కూడా ఆదివాసి ఉద్యోగ మహిళల ఆధ్వర్యంలో ప్రపంచ మహిళా దినోత్సవం జరగడం సంతోషంగా ఉన్నది అన్నారు.. ఈ కార్యక్రమంలో జూనియర్ లెక్చరర్ పూసం నీరజ, దొడ్డ అరుణ గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి , జారే సూరమ్మ సీనియర్ టీచర్, అడ్వకేట్ దొడ్డ భవాని, పొడుగు కనకమ్మ టీచర్, కురుసం కళ్యాణి టీచర్, పొడుగు పార్వతి జూనియర్ అసిస్టెంట్, ఈసం సామ్రాజ్యం టీచర్, ఎదల్ల పెల్లి రాధ టీచర్, బొర్ర పద్మ టీచర్, గోగ్గల నీలిమ భరతనాట్య,కళాకారిణి, బట్టు లీలావతి, పడిగ%ఎ%మంగతాయి టీచర్, జజ్జరి కాంతమ్మ టీచర్, పోలే బోయిన సావిత్రి , తాటి స్వరూప రాణి ,కణితి భవాని, పూనేం విజయ ,పడిగ మమత ,పడిగ హైమావతి జూనియర్ అసిస్టెంట్, ముక్తి నాగమణి , వై భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమ నిర్వహణ, కేక్ కటింగ్, భోజనాల ఏర్పాట్లు అన్నీ కూడా ఆదివాసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం తరపున అధ్యక్షులు వజ్జ రామారావు, కార్యవర్గ సభ్యులు పెనక స్వామి, పొడుగు సమ్మయ్య, అరేం చంద్రయ్య, బండేబోయిన వెంకటేశ్వర్లు, పొలెబోయిన సత్యమూర్తి, పూనేం వెంకటేశ్వర్లు, బట్ట మంగయ్య, జెజ్జరి జానకిరామ్, వజ్జ రవితేజ, బట్ట శ్రీకాంత్, చుంచు సంతోష్ తదితరులు హాజరైన మహిళలకు సేవలందించారు.



# నినాదంగానే మిగిలిపోతున్న అభివృద్ధి !







**హైద్రాబాద్ :** విపక్షంలో ఉన్నప్పుడు కనిపించిన అనేకానేకసమస్యలను... అధికారంలో ఉన్నప్పుడు విస్మరిస్తున్నారు. ప్రజలు, రైతులు, నిరుద్యోగులు తదితర సమస్యలు అధికారంలోకి వచ్చాక వారికి కనిపించడం లేదు. ఇందుకు మోడీ కూడా మినహాయింపు కాదు. గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉంటూ అనేక రకాలుగా యూపిఎ ప్రభుత్వాన్ని విమర్శించి, మన్మోమన్ సింగ్‌ను మౌనసింగ్‌గా అభివర్ణించిన మోడీ ఇప్పుడు ప్రధాన సమస్యలను పట్టించుకోవడం లేదు. ఇప్పటికే పదేళ్ల పుణ్యకాలం గడిచిపోయింది. 78వ స్వాతంత్ర్య దినోత్సవం జరుకున్నాం. ఇంకా రైతులు, నిరుద్యోగుల సమస్యలు రెట్టింపు అయ్యాయే తప్ప తగ్గలేదు. మన నాయకులు కూడా నైతికంగా పతనమవుతూ వచ్చారు. అధికారమే పరమావధిగా రాజకీయాలు రాజ్యమేలుతున్నాయి. అధికారం కోసం సమాజాన్ని కులాలు, మతాల పేరిట ముక్కలు చెక్కలు చేశారు. తప్పుడు పనులు చేసే వారు కూడా కులాన్ని రక్షణ కవచంగా వాడుకోవడం మొదలెట్టారు. వజ్రోత్సవాల సందర్భంగా మన పతనాన్ని చూస్తే ఆవేదనే మిగులుతుంది. ధరలు ఇబ్బడిముబ్బడిగా పెరుగుతున్నా పట్టించుకోవడం లేదు.నివారణకు చర్యలు తీసుకోవడం లేదు. క్షేత్రస్థాయిలో చర్చించడం లేదు. పార్లమెంటులో చర్చించడం లేదు. అఖిలపక్షం ఏర్పాటు చేసి చర్చించడం లేదు. మోడీ పార్లమెంటులో కనిపించరు. ప్రజల్లోకి రారు. ప్రజలు తమస సమ్యలను ఎక్కడ చెప్పుకోవాలో తెలియడం లేదు. ప్రజల్లోకి వెళ్లి సమస్యలను ఆరా తీయడం లేదు. ఇలాగే పాలన కొనసాగిస్తే మరో 20 ఏళ్లయినా భారత్ బలపడదు. అత్యాచార ఘటనలు, పేపర్ లీకేజీలపై కఠిన చర్యలు తీసుకోవడం లేదు. పన్నులు వసూళ్లతో ప్రజలను పీల్చి పిప్పి చేయడం తప్ప మరో ధ్యాస బిజెపి పాలకులకు కనిపించడం లేదు.ఈ దశలో భారతదేశం స్వాతంత్యోత్సవాలను పురస్కరించుకుని 78 ఏళ్ళు అవుతున్న సందర్భంగా దేశ విదేశాల్లోనూ వేడుకలు అంబరాన్ని అంటాయి. ఊరూవాడా మువ్వన్నెల జెండా రెపరెప లాడింది. ప్రజలు తమ దేశభక్తిని మనసారా చాటారు. ఈ స్ఫూర్తిని ఇంకా ముందుకు తీసుకుని పోవాలని ప్రజలు మాత్రమే సంకల్పం ప్రకటించారు. పాలకులు ఇక తమ రాజకీయాలను పక్కన పెట్టి దేశంకోసం శ్రమించాల్సిన సమయమిది. ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సామాజిక, ఆర్థిక న్యాయానికి విలువనిచ్చే అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, పౌర గ్రూపులు స్వార్థపర రాజకీయశక్తులతో పోరాడేందుకు సమైక్యంగా కృషి చేయాలి.అప్పుడేపోరాట యోధులు సాధించి పెట్టిన స్వాతంత్ర్య లక్ష్యాలను ముందుకు తీసుకెళ్ళ గలుగుతాం. ఆధునిక కాలంలో ఒక స్వతంత్ర దేశం సాధించిన పురోగతిని అంచనా వేయడానికి 78 ఏళ్ల సుదీర్ఘ కాలం సరిగ్గా సరిపోతుంది. మనం సంబరంగా జరుపుకుంటున్న ఈ ఉత్సవాలను పునఃసమీక్షించు కుని ముందుకు సాగాల్సి ఉంది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 78 ఏళ్లు పూర్తయినా ఇంకా దారిద్య్రం పోలేదు. పేదలు పేదలుగా ఉంటున్నారు. గృహవసతి అందని ద్రాక్షగా మారింది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత శాస్త్ర సాంకేతిక రంగాలలో ఎంతో అభివృద్ధిని సాధించాం. ఆర్థికంగా కూడా పురోగమించాం. 1947లో స్వాతంత్ర్యం వచ్చినప్పుడు మన దేశ వార్షిక బడ్జెట్ 250 కోట్లు దాటలేదు. ఇందులో దాదాపు 30 కోట్ల ద్రవ్యలోటు ఉంది. ఇప్పుడు దేశ వార్షిక బడ్జెట్ దాదాపు 30 లక్షల కోట్ల వరకు ఉంది. వార్షిక ఆదాయం 170 కోట్ల వరకు మాత్రమే ఉన్నప్పటికీ నాటి పాలకులు ప్రభుత్వరంగ సంస్థలను, సాగునీటి ప్రాజెక్టులను చేపట్టారు. పంచవర్ష ప్రణాళికల ద్వారా వాటిని పూర్తి చేశారు. ఇప్పుడు ప్రభుత్వ ఆదాయం ఇబ్బడిముబ్బడి గా పెరిగినప్పటికీ దశాబ్దాల క్రితం ఏర్పాటైన ప్రభుత్వరంగ సంస్థలను అమ్ముకుం టున్నాం. ఉపాధి ఉద్యోగ రంగాలను దెబ్బతీస్తున్నాం. దేశం అభివృద్ధి పథంలో పరుగులు తీస్తోందని చెప్పుకొంటున్న పాలకులే పేదరికం పేరిట ఉచిత పథకాలకు తెర తీస్తున్నారు. మరోవైపు లక్షల కోట్ల కార్పోరేట్ రుణాలను మాఫీ చేస్తున్నాం. ప్పుడు రాష్ట్రాల్లో గానీ, కేంద్రంలో గానీ అధికారంలో ఉన్నవారెవరూ 1947కి ముందు పుట్టినవాళ్లు కారు. ప్రజా జీవితంలో ఉన్నత ప్రమాణాలు అంటే ఎలా ఉంటాయో చెప్పేవారు కూడా లేరు. ఎవరైనా చెప్పడానికి ప్రయత్నించినా ఎగతాళికి గురవుతున్నారు. అత్యంత దుర్భరమైన దారిద్య్రం నెలకొన్న, వ్యాధులతో కునారిల్లుతున్న, నిరక్షరాస్యులైన ప్రజలతో నిండిన ఒక దేశంలో ఆధునిక పెట్టుబడిదారీ వ్యవస్థను నిర్మించాలని భారతదేశంలో అధికారంలోకి వచ్చిన కొత్త పాలక వర్గాలు భావించాయి. రెండు శతాబ్దాల పాటు సాగిన వలస పాలనతో దేశం మొత్తంగా కుంగుబాటుకు గురైంది. అభివృద్ధి వెనుకపట్టు పట్టింది. స్వాతంత్యానికి ముందు అర్ధ శతాబ్దంలో వ్యవసాయ జనాభా తలసరి ఆదాయం పూర్తిగా క్షీణించింది. 1950లో రాజ్యాంగాన్ని ఆమోదించడం, పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థను ఏర్పాటు చేయడం స్వతంత్ర భారతదేశం సాధించిన ముఖ్యమైన విజయం. నయా ఉదారవాద విధానాలకు మారడంతో, మూడు దశాబ్దాల క్రితం వరుసగా వచ్చిన ప్రభుత్వాలు సంపన్నులను మరింత సంపన్నులుగా తయారు చేసే అభివృద్ధి పంథాను పెంచి పోషిస్తూ వచ్చాయి. బూర్జువా సంస్థలకు, వారితో కుమ్మక్కైన - అంతర్జాతీయ ఆర్థిక పెట్టుబడి దారులకు అనుకూలంగా లొంగి వుండేటు వంటి విధానాల రూపకల్పన పెరుగుతూ వచ్చింది. మోడీ ప్రభుత్వం కూడా గత ఎనిమిదేళ్ళ కాలంలో నయా ఉదారవాద విధానాలను దూకుడుగా అమలు చేసింది. దీనివల్ల పరిస్థితులు మరింత అధ్వాన్నంగా మారాయి.ప్రజారోగ్య వ్యవస్థ, ప్రభుత్వ విద్యా వ్యవస్థ ల్లో అభివృద్ధి, విస్తరణకు సంబంధించి వైఫల్యం నెలకొంది.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101